దేశ భాషలందు తెలుగు లెస్స

తెలుగు భాషా వికాసం! తెలుగు సంస్కృతి ప్రకాశం!

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రపంచ తెలుగు మహాసభలు - 2012

**తేదీలు:**

2012 డిశంబరు 27,28,29

గురు, శుక్ర, శనివారాలలో

**వేదిక:**

తిరుపతి, చిత్తూరు జిల్లా,

ఆంధ్రప్రదేశ్

## పరిచయ పత్రం

'ప్రపంచ తెలుగు మహాసభలు' - ఈ పేరు వినగానే ప్రపంచంలోని ప్రతి తెలుగువాడి హృదయం పులకిస్తుంది. మనస్సులో తెలుగు భాషాసంస్కృతుల ఔన్నత్యం గుర్తుకు తెచ్చుకొని పరవశిస్తుంది. తెలుగు మాట-పాట-పద్యం-నృత్యం-నాటకం-జానపదం-కట్టు-బొట్టు-రుచులు-సంప్రదాయాలు-ఒకటేమిటి.. 'తెలుగు' అన్న మూడక్షరాలతో ముడిపడి ఉన్న ప్రతీదీ పవిత్రంగా పలకరిస్తుంది. 'నా తెలుగు భూమి పూలవనాల చెలిమి' అని ఎలుగెత్తి నినదించాలనిపిస్తుంది.

'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్న శ్రీకృష్ణదేవరాయల వారి సూక్తిని ప్రపంచమంతా మరోసారి ప్రతిధ్వనింపజేయాలనిపిస్తుంది. అవును - ప్రపంచ తెలుగు మహాసభలు - 2012 డిశంబర్ 27,28,29 తేదీలలో తిరుపతిలో వైభవోపేతంగా జరగనున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వీటిని నిర్వహిస్తుంది. ఇది ప్రతితెలుగింటి పండుగ. అందరు తెలుగు బంధువులు ఒకచోట చేరి నిర్వహించుకునే పండుగ. దేశ విదేశాల నుంచి వేలాది ప్రతినిధులు, ప్రముఖులు, మేధావులు, కవులు, సాహితీవేత్తలు, కళాకారులు ఒకచోట చేరి తెలుగు భాషాసంస్కృతుల దశను దిశను చర్చించుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకునే మహత్తర, మహోదాత్త, మహానందదాయక సభలివి!

దర్శించండి:

www.worldteluguconference.com

**నేపథ్యం :**

- 1975 ఏప్రియల్ 12-18 తేదీలలో మన రాష్ట్రంలో హైదరాబాద్‌లో మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు వైభవోజ్జ్వలంగా జరిగాయి.
- 1981 ఏప్రియల్ 14-18 తేదీలలో మలేషియా దేశంలో కౌలాలంపూర్‌లో జరిగాయి.
- 1990 లో డిశంబర్ 10-13 తేదీలలో మారిషస్‌లో జరిగాయి.
- ప్రస్తుతం 2012 డిశంబర్ 27, 28, 29 తేదీలలో తిరుపతిలో జరుగనున్నాయి.

**లక్ష్యం :**

ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు నేలపై 37 ఏళ్ల విరామం తర్వాత జరుగుతున్న ప్రతిష్ఠాత్మకమైన సభలు. ఈ సభలలో ప్రపంచంలోని తెలుగుజాతి యావత్తూ ఆనందోత్సాహాలతో పాలుపంచుకోవటంతో పాటు, ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు భాష వినియోగాన్ని ముమ్మరం చేయడం ఈ సభల లక్ష్యం.

**ఆశయాలు :**

1. వైభవోపేతమైన మన తెలుగు జాతి భాషాసంస్కృతులపై నేటి బాలలకు, యువతరానికి ఆసక్తిని, అభినివేశాన్ని కల్పించేలా కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడం. భావితరానికి తెలుగు సంస్కృతిని సమగ్రంగా అందించేలా కృషి చేయడం.
2. ప్రపంచీకరణ నేపథ్యంలో విదేశాలలో, మన దేశంలోని ఇతర రాష్ట్రాలలో, నేల నాలుగు చెరగుల ఉన్న తెలుగువారిలో భావ సమైక్యాన్ని కలిగించేలా, వారందరిని ఒక వేదికపై చేర్చి తెలుగు భాషాసంస్కృతులు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను చర్చించి పరిష్కారాలు కనుగొనడం.
3. తెలుగు భాషను ప్రముఖ ప్రపంచ భాషలతో సరితూగేలా అంతర్జాలంలో (ఇంటర్‌నెట్) ఉపయోగించేలా అన్ని చర్యలు చేపట్టడం.
4. తెలుగును పాలనాభాషగా, బోధనాభాషగా, ప్రసారమాధ్యమ భాషగా సమర్థంగా వినియోగించే అన్ని చర్యలు తీసుకోవడం.
5. తెలుగువారికి శతాధిక జానపద, సంప్రదాయ కళారూపాలున్నాయి. వాటన్నింటి పరిరక్షణ, ప్రదర్శనలకు అవకాశం కల్పించి, అవి ప్రచారం పొందేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం.
6. వేల యేండ్ల చరిత్ర గల తెలుగుజాతిపై గతంలో జరిగిన పరిశోధనలు ఒకచోట చేర్చి, పరిశీలించి, ఇంకా పరిశోధించవలసిన అంశాలను గుర్తించి, పరిశోధకులను ప్రోత్సహించడం. తెలుగు జాతి ప్రాచీనతను, ప్రశస్తులను వెలుగులోకి తేవడం.
7. తెలుగుజాతి సాహిత్య, సాంస్కృతిక, వైజ్ఞానిక చరిత్రపై సమగ్రమైన గ్రంథాలను ప్రచురించడం. తెలుగు భాషానిఘంటువులను పరిపుష్టం చేయడం. నూతన పారిభాషిక పదాలు తయారు చేయడం.
8. తెలుగు భాషను అభ్యసించే వారికి ఆకర్షణీయమైన పాఠ్య గ్రంథాలు, బోధనోపకరణాలు సరళమైన సులభ శైలిలో తయారుచేసి వినియోగించేలా చర్యలు తీసుకోవడం.
9. తెలుగు నేలపై గల చారిత్రిక, ఆధ్యాత్మిక స్థలాలకు, పర్యాటక కేంద్రాలకు తగిన ప్రాచుర్యం కల్పించడం.

# ప్రపంచ తెలుగు మహాసభలు - 2012 - ప్రణాళిక

**మాన్య ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి** అధ్యక్షులుగా నిర్వహణ కమిటీ ఏర్పాటయింది. రాష్ట్రంలోని మంత్రులు, కేంద్రంలోని తెలుగు మంత్రులు, శాసనమండలి, శాసన సభ, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రముఖులతో కమిటీలు ఏర్పడ్డాయి. ఈ సభల నిర్వహణకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.25.00 కోట్లు కేటాయించింది. ఎనిమిది మంది మంత్రులతో ఈ క్రింది కాబినేట్ కమిటీని ఏర్పాటు చేసింది

1. **గౌ॥ శ్రీ వట్టి వసంత కుమార్**
   రాష్ట్ర సాంస్కృతిక శాఖామాత్యులు
2. **గౌ॥ శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి**
   రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖామాత్యులు
3. **గౌ॥ శ్రీ ఎన్. రఘువీరారెడ్డి**
   రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు
4. **గౌ॥ డా. శ్రీమతి జె.గీతారెడ్డి**
   రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖామాత్యులు
5. **గౌ॥ శ్రీ డి. శ్రీధర్ బాబు**
   రాష్ట్ర పౌరసరఫరాల, ఎన్.ఆర్.ఐ. శాఖామాత్యులు
6. **గౌ॥ శ్రీమతి గల్లా అరుణ కుమారి**
   రాష్ట్ర గనులు, భూగర్భ శాఖామాత్యులు
7. **గౌ॥ శ్రీ పార్థసారథి**
   ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాధ్యమిక విద్యా శాఖామాత్యులు
8. **గౌ॥ శ్రీమతి డి.కె.అరుణ**
   రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు

- ఆంధ్రప్రదేశ్ – చిత్తూరు జిల్లా – తిరుపతిలోని రాజీవ్ నగర్ – అవిలాలలో 90 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతాయి.
- ఈ ప్రాంగణంలో ఒక ప్రధాన వేదికతో పాటు ఐదు ఉపవేదికలు, ఐదు సెమినార్ హాళ్లు, ప్రపంచ తెలుగు పుస్తక ప్రదర్శన–తెలుగు పురావస్తు ప్రదర్శన శాల - తాళపత్ర, లిఖిత గ్రంథాల, శాసనాల ప్రదర్శన - చేనేత హస్తకళల ప్రదర్శనశాల, తెలుగు పుష్ప ప్రదర్శన - వైద్య సహాయ కేంద్రం - అన్ని తెలుగు రుచులు లభించే ఆహార శాలలు - గ్రామీణ క్రీడా ప్రదర్శనలు - సురభి నాటక ప్రదర్శనలు - ఆపాత మధుర చలన చిత్ర ప్రదర్శనలు, ఎన్నో మరెన్నో నెలకొల్పబడతాయి.
- అగ్రశ్రేణి కవులు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతోపాటు వర్ధిష్ణువులకు కూడా కళాప్రదర్శనలకు అవకాశం కల్పించబడుతుంది.
- ప్రపంచ తెలుగు మహాసభల ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడుతుంది.
- వందలమంది సాహితీవేత్తలు, మేధావులు, సదస్సుల్లో పాల్గొని పత్రాలు సమర్పిస్తారు.
- రెండు వందలకు పైగా తెలుగు సాహిత్యం – సంస్కృతి – చరిత్రలపై లఘుగ్రంథాలు (మోనోగ్రాఫ్)లు ఆవిష్కరించబడతాయి.
- తొలి తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక 'తెలుగువాణి' పునర్ముద్రించబడుతుంది.
- తెలుగు మహాసభల ప్రత్యేక సంచికలు ఆవిష్కృతమౌతాయి.
- వేలాది మంది విదేశీ తెలుగు ప్రతినిధులు, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు, మన రాష్ట్రంలోని లక్షలాదిమంది తెలుగు వారు ఈ సభలలో పాల్గొంటారు.
- ప్రపంచ తెలుగు మహాసభల కోసం తెలుగు ప్రజల్ని చైతన్యం చేయడం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాల్లో జిల్లా సాంస్కృతిక సదస్సులు, నవంబర్ 15 నుండి డిశంబర్ 25 వరకు జరుగుతాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ పొరుగు రాష్ట్రాలలో చెన్నై, హెూసూరు, బెంగళూరు, బళ్ళారి, బరంపురం, ఖరగ్‌పూర్, ముంబయ్, అహమ్మదాబాద్, ఛత్తీస్‌ఘడ్, న్యూఢిల్లీలలో కూడా జిల్లా సాంస్కృతిక సదస్సులు జరుగుతాయి. వీటిలో ఆయా జిల్లా లోని గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా స్థాయిలో తెలుగు భాషపై సదస్సులు, కళాప్రదర్శనలు, ఊరేగింపులు, ప్రముఖులకు సత్కారాలు ఎన్నో ఉంటాయి.
- ఈ సదస్సుల నిర్వహణకు హైదరాబాద్‌లో రవీంద్రభారతి ప్రాంగణంలోను, తిరుపతిలో 'మహతి' ఆడిటోరియం ప్రాంగణంలోను రెండు కార్యాలయాలు ప్రారంభమయ్యాయి.

## ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొనడం ఎలా ?

- ఈ సభలలో పాల్గొనేందుకు సాధారణ ప్రజలకు ఎటువంటి రుసుము లేదు. పూర్తిగా ఉచితం.
- ప్రతినిధులుగా పాల్గొనే భారతీయులు రూ.500/-, విదేశాలలోని వారు 20 అమెరికన్ డాలర్లు చెల్లించాలి.
- ఈ మొత్తాన్ని ప్రపంచ తెలుగు మహాసభల కార్యాలయం, హైదరాబాదు 'రవీంద్రభారతి ప్రాంగణం'లో కానీ తిరుపతి 'మహతి' ఆడిటోరియం ప్రాంగణంలో కానీ నేరుగా నగదు లేదా డి.డి. రూపంలో చెల్లించవచ్చు. బయట ప్రాంతాలవారు 'డైరక్టర్, సాంస్కృతిక శాఖ' పేరిట ఏదైనా జాతీయ బాంకు నుంచి డి.డి. తీసి పోస్టు చేయవచ్చు.
- ప్రతినిధులుగా హాజరయ్యే వారికి ప్రపంచ తెలుగు మహాసభల 'కిట్ బాగ్' ఉచితంగా ఇస్తారు. సభల మూడు రోజుల పాటు మధ్యాహ్న భోజనం, అల్పాహారం ఉచితం. వసతి సౌకర్యం చెల్లింపు పద్ధతిలో రిజర్వు చేయబడుతుంది. వారికి ప్రత్యేక గుర్తింపు కార్డు ఉంటుంది.
- పాల్గొనే వారు **www.worldteluguconference.com** దర్శించి అందులో ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చు.
- ప్రపంచ తెలుగు మహాసభల ఇతర వివరాల కోసం ఈ క్రింది మార్గాలలో సంప్రదించవచ్చు.
- వెబ్‌సైట్ దర్శనం : **www.worldteluguconference.com** గూగుల్‌లో కూడా **world telugu** అని టైప్ చేయగానే వెబ్‌సైట్ తొలిపేజీలో కనపడుతుంది.

| | | | |
|---|---|---|---|
| ఈ మెయిల్ | : | **fourthwtc@gmail.com** | |
| వెబ్‌సైట్ | : | **www.worldteluguconference.com** | |
| చిరునామాలు | : | 1. | ప్రపంచ తెలుగు మహాసభల కార్యాలయం,<br>రవీంద్రభారతి,<br>సైఫాబాద్,<br>హైదరాబాదు – 500 004 |
| ఫోన్ & ఫ్యాక్స్ నెం. | : | | 040-23235559 |
| | | 2. | ప్రపంచ తెలుగు మహాసభల కార్యాలయం,<br>'సాహితీ నిలయం',<br>మహతి ఆడిటోరియం ప్రాంగణం,<br>తిరుపతి – 517 501 |
| ఫోన్ నెం. | : | | 0877-2264139 |
| ఫ్యాక్స్ నెం. | : | | 0877÷2264133 |


ఈ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో అన్ని ప్రభుత్వ శాఖలు పాలుపంచుకుంటాయి. విభిన్న విషయాలపై ప్రత్యేక కమిటీలు ఏర్పడ్డాయి. అందరు ప్రజాప్రతినిధులు ఈ సభలలో ప్రముఖంగా భాగస్వాములై సభలను దిగ్విజయం చేస్తున్నారు. తెలుగు ప్రజలందరూ ఎంతో ఉత్సాహంగా, ఉద్వేగంగా ఈ సభలకోసం ఎదురు చూస్తున్నారు.

ఈ సభల నిర్వహణకై మీ సలహాలు, సూచనలు, సందేశాలు వెబ్‌సైట్ ద్వారా కానీ, తపాలా, ఈ-మెయిల్స్ ద్వారా గానీ తెలియజేయవచ్చు.

అందరికీ ఇదే మా సాదర ఆహ్వానం